## ఘనంగా సిపిఐ ఆవిర్భావ

# దినోత్సవ వేడుకలు

◆ త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర ఎర్రజెండాది



**కోసిగి.డిసెంబర్26(నవభూమి )** భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోసిగి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు ముందుగా సిపిఐ జెండాను ఆవిష్కరణ సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ ఆవిష్కరించారు అనంతరం ప్రజా సంఘ నాయకులతో కలసి కేక్ కట్ చేశారు .ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి .గోపాల్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు..పీడిత ప్రజల బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం సిపిఐ జెండా మాత్రమేనని అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అందులో అనేక త్యాగదనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని ఉనికిపుచ్చుకొని ముందుకు నడవాలని, ఓట్లు సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా కులమతలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడేది పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద బడుగు బలహీన వర్గాల పై మోపుతున్న బారాలను తిప్పికొట్టాలని అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అములు చేసేలా పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు .అలాగే కార్మికులు,రైతులపై, మోపుతున్న భారాలు చట్టాలు ను వ్యతిరేకిస్తూ ఎప్పటికప్పుడు ఉద్యమ పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మూకన్న,డి హెచ్ పి ఎస్ మండల సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి,మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిన్న ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి రాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస. ఈరేష్,ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు జీవన్,ప్రతాప్,ప్రకాష్,బాబు,మహేష్,చిన్న,రమేష్,పురుషోత్తం,జానీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సాయంతో ఆదుకోండి

**న్యూఢిల్లీ–నవభూమి:** స్వర్ణాంధ్ర విజన్–2047ను సాకారం చేసేందుకు అన్ని విధాలా సాయం అందించాలని ప్రధాని మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందన్నారు. ఐదేళ్లలో రావలసిన రెవెన్యూ లోటు గ్రాంటును మూడేళ్లలోనే వాడేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందించాలని అభ్యర్థించారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా... తమ వంతుగా రాష్ట్రప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, వాటిని చేరుకునేందుకు సిద్ధం చేసిన ప్రణాళికలను, ఆలోచనలను ప్రధానికివివరించారు.

వచ్చే నెలలో మోదీ చేతుల మీదుగా రాష్ట్రంలో భారీగా తలపెట్టిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపే ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం ప్రధానితో ఆయన నివాసంలో చంద్రబాబు భేటీ అయ్యారు. 45 నిమిషాలు ఇది సాగింది.








## ఏఐవైఎఫ్ కోసిగి మండల నూతన

# కమిటీ ఎన్నిక




**కోసిగి డిసెంబర్26(నవభూమి)** కోసిగి మండలం స్థానిక సిపిఐ కార్యాలయంలో అఖిల భారత యువజన సమైఖ్య (ఏఐవైఎఫ్) నూతన మండల కమిటీని సిపిఐ మండల కార్యదర్శి ఎం. గోపాల్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి ఎం.రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో యువత పాత్ర కీలకమైందని దానిని అనుసరించి ముందుకు పోవాల్సిన బాధ్యత యువతరం పై ఉందని వారన్నారు. యువతరాని ఉద్యమ పోరాటాల ద్వారా చైతన్యం చేస్తూ దేశ అభివృద్ధిలో భాగం చేసిందని వారు తెలిపారు. స్వాతంత్ర ఉద్యమంలో అఖిల భారత యువజన సమైఖ్య కీలక పాత్ర పోషించిందని, తద్వార దేశానికే వెన్నెముకగా యువత పాత్ర ఉందని నిరూపించిందని ఆయన అన్నారు. కోసిగి మండలంలో యువతకు ఉపాధి కల్పన లేక వలసలు పోతున్న పరిస్థితులు ఉన్నాయ ని వాటి మీదా దృష్టి పెట్టి వలసలు తగ్గించే ప్రయత్నంలో భాగంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. మండల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులుగా పి. చిన్న, ఉపాధ్యక్షులుగా కృష్ణ, అంజి, ప్రకాష్, రమేష్ మండల కార్యదర్శిగా ఏ. జీవన్ సహాయ కార్యదర్శులుగా హనుమంతు, వీరేష్, మహేష్, సుధాకర్ బాబు మరో 15 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గోపాల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్న, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే ప్రభుత్వంలో విపరీతంగా

# విద్యుత్ చార్జీలు పెంచారు



# ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణ రాజును కలిసిన టీడీపీ యువనేత రాయపాటి భరత్ సాయి సోమేష్



**దెందులూరు డిసెంబర్ 26 నవభూమి** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణం రాజు ను దెందులూరు మండలం పెరుగు గూడెం గ్రామానికి చెందిన ప్రముఖులు రైతు సంఘం నాయకులు రాయపాటి వెంకటరామయ్య కుమారుడు యువనేత. రాయపాటి భరత్ సాయి సోమేష్ మర్యాద పూర్వకంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ అసెంబ్లీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కలిసి పూల బోకేను అందించారు

# సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్లో ముగిసిన క్రిస్మస్ వేడుకలు

**దెందులూరు డిసెంబర్ 26 నవభూమి** దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామం పరిధిలోని వేగవరం సమీపంలో ఉన్న నూతన హంగులతో డిజిటల్ స్థాయిలో ఏర్పాటుచేసిన సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా కనులు పండుగ జరిగి ముగిశాయి. గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ జోసఫ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా గ్లోబల్ స్కూల్లో ఏసుక్రీస్తు నమూనా సెమీ క్రిస్మస్ యొక్క విశిష్టతతో వైభవంగా రకరకాల విద్యుత్ కాంతుల బలుపులతో స్టార్ లను వెలిగించి కొవ్వొత్తులతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించి ముగింపు ప్రార్థనలు చేశారు చిన్నారులు చక్కగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు







# కూటమి ప్రభుత్వంలో బాదుడే బాదుడు

- వైసీపీనేత మాజీప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి
- నేడు శింగనమల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం
- వైసీపీ శ్రేణులు, రైతులు తరలిరావాలని పిలుపు



**అనంతపురం డిసెంబర్ 26 నవభూమి** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచారని, ఆరు నెలల కాలంలో రాష్ట్ర ప్రజలపై 15వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారని పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని వైసీపీ నేత, మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా అనంతపురం జిల్లా శింగనమల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు పెంచడంతోపాటు, విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడం జరిగిందన్నారు. నెలకు సామాన్య మధ్యతరగతి కుటుంబానికి నెలకు 200 రూపాయలు కరెంటు బిల్లు వస్తే ప్రస్తుతం ఆ బిల్లు 500 రూపాయలకు పెరిగింది అన్నారు. విద్యుత్ చార్జీల పెంపులో రాష్ట్రంలో మొదటి విడతగా 6000 కోట్ల భారాన్ని పెంచితే రెండో విడతలో 9000 కోట్లు ప్రజలపై భారం మోపుతున్నారని ఇది కూటమి ప్రభుత్వానికి తగదు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచనని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడం జరిగిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. కరెంటు బిల్లులు పెంచకపోయిన అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి నాయకులు వైసీపీ ప్రభుత్వం పై విమర్శలు చేయడం జరిగిందన్నారు. ఇది టిడిపి కూటమి ప్రభుత్వానికి మంచి పద్ధతి కాదన్నారు విద్యుత్ చార్జీలు పెంపునకు నిరసనగా శింగనమల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎన్డీయే ప్రభుత్వంలో విపరీతంగా

# విద్యుత్ చార్జీలు పెంచారు

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబుది ఒక మాట అధికారంలో మరో మాట
- డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి
- వైసీపీ శ్రేణులు, రైతులు తరలిరావాలని పిలుపు



**అనంతపురం డిసెంబర్ 26 నవభూమి** రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచారని చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడుతారని, విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు భారం పడుతుందని దాదాపు రాష్ట్రంలో 15000 కోట్ల రూపాయలు ప్రజలపై మోపారని ఇది మంచి పద్ధతి కాదని వైసీపీ నేత డిప్యూటీ మేయర్ కోగ ట%శీ% విజయ భాస్కర్ రెడ్డి విమర్శించారు. గురువారం అనంతపురం నగరంలోని డిప్యూటీ మేయర్ కె .విజయభాస్కర్ రెడ్డి వైసిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కే.విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా అనంతపురం జిల్లా కేంద్రంలో శు క్రవారం నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు . తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు పెంచడంతోపాటు, విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడం జరిగిందన్నారు. నెలకు సామాన్య మధ్యతరగతి కుటుంబానికి నెలకు 200 రూపాయలు కరెంటు బిల్లు వస్తే ప్రస్తుతం ఆ బిల్లు 500 రూపాయలకు పెరిగింది అన్నారు. విద్యుత్ చార్జీల పెంపులో రాష్ట్రంలో మొదటి విడతగా 6000 కోట్ల భారాన్ని పెంచితే రెండో విడతలో 9000 కోట్లు ప్రజలపై భారం మోపుతున్నారని ఇది కూటమి ప్రభుత్వానికి తగదు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచనని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచడం జరిగిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. కరెంటు బిల్లులు పెంచకపోయిన అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి నాయకులు వైసీపీ ప్రభుత్వం పై విమర్శలు చేయడం జరిగిందన్నారు. ఇది టిడిపి కూటమి ప్రభుత్వానికి మంచి పద్ధతి కాదన్నారు విద్యుత్ చార్జీలు పెంపునకు నిరసనగా శింగనమల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు, రైతులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల రైతుల కోసం ధర్నా చేయడం జరిగిందని ఆ కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా సక్సెస్ చేశారని ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ చార్జీల పెంపనకు నిరసనగా చేపట్టే కార్యక్రమానికి అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ రెవ. అర్.ఆనంద రావు

**పుల్లలచెరువు మండలం డిసెంబర్26నవభూమి** పుల్లలచెరువు మండలంతెల్ల గట్ల గ్రామం లోని యేసు కృపా ప్రార్థన మందిరం పాస్టర్ బంకా అబ్రాహాము ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరములుగా నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రణ చేస్తున్నారు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2025 సంవత్సరం క్యాలెండర్ ను పుల్లల చెరువు ఇమ్మానియేల్ తెలుగు చర్చి సంఘ కాపరి రెవరెండ్ ఆర్ ఆనందరావు వాక్యమును అందించి ప్రార్థన చేయగా గాస్పల్ సింగర్ బంక శ్రీనివాస్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బడిపాటి వెంకటేశ్వర్లు బడిపాటిదేవదాస్. లింగంగుంట్ల ఆహారోను. బ డిపాటి లక్ష్మణ్ ఆరేవుల యర్ర గురవయ్య.అరేవుల ఏసోబు.సుబ్బయ్య.



# గోపన్నపాలెంలో కాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వంగవీటి మోహన రంగా వర్ధంతి







**దెందులూరు డిసెంబర్ 26 నవభూమి** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం అహర్నిశలు కృషి చేసిన స్వర్గీయ కాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ మంత్రి వంగవీటి మోహనరంగా చేసిన సేవలు ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు మరువలేరని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. గోపన్నపాలెం గ్రామం మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) అన్నారు. మండలంలోని గోపన్నపాలెం గ్రామ పరిధిలోని నాలుగు కూడలి సెంటర్లో స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా గోపన్నపాలెం కాపు సంఘం నాయకులు టిడిపి జనసేన భాజపా నాయకుల ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు వంగవీటి మోహన్రంగా చిత్రపటానికి స్థానిక జనసేన నాయకులు గోపన్నపాలెం మాజీ గ్రామ సర్పంచ్ కొండేటి హనుమంతు. జనసేన నాయకులు ఏనుగు సీతారాములు, టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శీను. బజారు గణేష్. ప్రభుత్వ వ్యాయామ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పూజారి శ్రీనివాసరావు. మోదుగు నితిన్ సింగలూరి రామకృష్ణ. అల్లు శ్రీను. సురేంద్ర. ఏనుగు వెంకన్నబాబు.కాపు సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గోపన్న పాలెం గ్రామ కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. వంగవీటి మోహన రంగా వర్ధంతికి అన్ని పార్టీల నాయకులు పాల్గొని మోహనరంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు

# ఆయిల్ కార్పొరేషన్ డైరెక్టర్‌ను కలిసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం డిసెంబర్ 26 నవభూమి** హైదరాబాద్‌లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గురువారం కలిశారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి జూనియర్ డాక్టర్ల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించేందుకు సీ ఎస్ ఆర్ నిధుల ద్వారా మొబైల్ హెల్త్ వాహనాన్ని ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను ఎంపీ కోరడం జరిగింది. అలాగే గుంతకల్లు, అనంతపురము, గుత్తి, తాడిపత్రి రైల్వే స్టేషన్లో వృద్ధులు, దివ్యాంగులు ప్రయాణ సౌకర్యం కోసంబ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు.

## జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్ట్రియల్

# సెంట్రల్ టీం పర్యటన

- ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలి.. అన్ని విధాల సన్నద్ధం కావాలి
- జిల్లా శివ్ నారాయణ్ శర్మ, (ఎఫ్.ఏ.సి)



**అనంతపురం, డిసెంబర్ 26 నవభూమి** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రకటించిన కరువు మండలాలలో పర్యటించేందుకు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేయడానికి జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం పర్యటన చేయనుందని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్–2024లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో 7 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలోని అనంతపురం, నార్పల, బుక్కరాయసముద్రం, రాప్తాడు, గార్లదిన్నె, యాడికి, విడపనకల్లు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించగా, కరువు సమయంలో పరిస్థితిని అంచనా వేయడానికి ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించనుందని తెలిపారు. ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం పర్యటన నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం ఆయా శాఖల అధికారులు అన్ని విధాల సన్నద్ధం కావాలన్నారు. కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో వసతి, వాహనాలు ఏర్పాటు, నోట్స్ సిద్ధం చేయడం చేయాలని, ఫొటోస్ ద్వారా కరువు పరిస్థితిని చూపించడం, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం, వర్షపాతం, తదితర అన్ని రకాల వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కేంద్ర బృందం క్షేత్రస్థాయి పర్యటన నేపథ్యంలో పోలీస్ సెక్యూరిటీ ఏర్పాట్లు, రూట్ మ్యాప్ తయారు చేయాలన్నారు. కరువు మండలాల్లో తాగునీటి సమస్యలు ఉంటే వారికి చూపించాలని, జల్ జీవన్ మిషన్ పనులు, ఉపాధి హామీ కింద లేబర్ బడ్జెట్ తయారీ, పనుల కల్పన, భూగర్భ జలాల పరిస్థితి తదితర వివరాలు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, రెండు రోజుల్లోగా ఇందుకు సంబంధించిన పిపిటి తయారు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కేంద్ర బృందం పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీం భాష, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, డిపిఎం ఆనంద్, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య,%% హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ ఎడి జయరామిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఆవిర్భావం 100 సంవత్సరాల ఘనత

- ఎందరోత్యాగాల,పోరాటాలకు చిహ్నామేఎర్రజెండా
- వారిత్యాగాలతో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం





**కుకునూరు (నవభూమి)విలేకరి డిసెంబర్ 26 :–** సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కుక్కునూరు మండలం లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.గ్రామ గ్రామాన తోరణాలు అలంకరించి అరుణపతాకాలను ఎగురవేశారు . కుక్కునూరు మండలంలో సుమారు 16 గ్రామాల్లో ఎర్రజెండాలు ఎగురవేశారు.కుక్కునూరు లో పార్టీ కార్యాలయం వద్ద మాజీ జడ్పీటీసీ వరకా శ్యామల జెండా ఆవిష్కరణ చేశారు.పార్టీ నూరేళ్ల వసంతోత్సవాలు పురస్కరించుకొని జిల్లా సమితి సభ్యులు మైసాక్షి వెంకటాచారి,కొన్నె లక్ష్మయ్య, అయితా సురేష్ బాబు కేక్ కట్ చేశారు.అనంతరం కుక్కునూరు పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పోలవరం నియోజకవర్గం కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 1925 ఉత్తరప్రదేశ్ లోని ఖాన్పూర్లో ఎంఎన్ రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిందని, నాడు దేశ స్వాతంత్రం కోసం మొదలుకొని నేడు తెలంగాణ సాయుధ పోరాటం వరకు అడుగడుగున పేద ప్రజల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం సమానత్వం కోసం నిత్యం పోరాటం కొనసాగిస్తూనే ఉందని అన్నారు.ఆనాడు దేశ స్వాతంత్రం కోసం సమానత్వం కోసం సిపిఐ అనేక పోరాటాల నిర్వహించిందని, పార్టీకి చెందిన అనేక మంది నాయకులు సంవత్సరాల పాటు రహస్యప్రాంతాల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పార్టీ నిర్మాణంపై దృష్టి సారించారని ఆయన అన్నారు.వందలాది మంది నాయకులు కార్యకర్తలు సంవత్సరాల పాటు జైల్లో మగ్గిన సందర్భాలు కోకోల్లలన్నారు. దేశ స్వాతంత్రం అనంతరం దేశంలో అంతరాలు లేని సమాజం కావాలని అంటరానితనం నిర్మూలించాలని ,దున్నేవానికే భూమి కావాలని, భూసంస్కరణలు తీసుకురావాలని అనేక ఉద్యమాలు నిర్వహించినటువంటి పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణలో రజాకారులను తుదిమిట్టించడానికి తెలంగాణ సాయుధ పోరాటం నడిపి సుమారు 4500 మంది ప్రాణ త్యాగం చేసిన పార్టీ సిపిఐ అని ఆయన అన్నారు.మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ ,వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అన్నారు.అధికారం ఉన్నా ,లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా నేనని ఆయన అన్నారు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొన్నె మాట్లాడుతూ పార్టీ పుట్టి వంద సంవత్సరాల అయిన సందర్భంగా మండలం లోని పార్టీ శాఖల్లో అందరూ ఇంట్లో పండగ లాగా సంతోషంగా జరుపుకోవడం జరిగిందన్నారు.ఇదే స్ఫూర్తితో పార్టీ భవిష్యత్తు కాలంలో ప్రజా సమస్యల పై నిర్వహించే పోరాటాల్లో అగ్రభాగాన నిలవాలనీ, పార్టీ పురోభివృద్ధికి ప్రతి ఒక్కరు కంకణబద్దులై శ్రమించాలనీ ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వరకా శ్యామల,అయితా సురేష్ బాబు,కూరాకుల బాబురావు, మడిపల్లి రమణయ్య,పల్లెల బిక్షం వరకా నరసింహారావు,వరసా పాపారావు,నకిరికంటి నాగరాజు గాడిద.వెంకటరమణ,ఎకో సోమరాజు, సోడే. రమేష్ , మడకం .ఉంగా, సోడే. నాగేష్, మడకం.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదాలను కలిసిన జిల్లా యూత్ వైసీపీ నూతన అధ్యక్షులు నాగార్జున్





**నెల్లూరు,డిసెంబర్ 26,(నవభూమి):**:నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని గురువారం సాయంత్రం ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నూతన అధ్యక్షులుగా నియమితులైన కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున్ మర్యాద పూర్వకంగా కలిశారు.జిల్లా యూత్ విభాగం అధ్యక్షులుగా నియమితులైన ఊటుకూరు నాగార్జున్ ను మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా యూత్ అధ్యక్షులుగా నియమితులైన కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున్ మాజీ ఎంపీ ఆదాలకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని శాలువాతో జిల్లా యూత్ అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం శ్రీనివాస్,మహిళా నాయకురాలు మల్లి నిర్మల,పలువురు నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదాలతో మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి భేటీ



**నెల్లూరు,డిసెంబర్ 26,(నవభూమి):**:నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డితో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించుకున్నారు.

## శివాలయంలో మహ చండీ హెూమం

**మాడుగుల డిసెంబర్ 26 నవభూమి**: మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో గత మూడు రోజులు గా శివాలయం లో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా గురువారం విశాఖ సుజాత నగర్ కు చెందిన సత్యనారాయణ , సత్య కాశీ అన్నపూర్ణ దంపతులు ఆధ్వర్యంలో మహా చండీ హెూమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమం , గ్రామ అభివృద్ధి దృష్టి లో పెట్టుకొని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమాలు ఈ నెల 24 నుంచి 26 వరకు నిర్వహించినట్లు వారు తెలిపారు.



## ద్విచక్ర వాహనదారులు

# తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

◆ హెల్మెట్ రక్షణ కవచం లాంటిది:జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల – నవభూమి :** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో గురువారం పోలీస్ అదికారులు వారి పరిధిలోని ప్రజలకు హెల్మెట్ ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారిని హెల్మెట్ ఏ విధంగా రక్షిస్తుంది, హెల్మెట్ ధరించకపోతే వారి పరిస్థితి ఏ విధంగా ఉంటుంది అనే విషయాలను వినూత్నంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎదుటి వారి నిర్లక్ష్యం వల్ల (లేక) స్వీయ తప్పిదాల వలనో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారే మృత్యువాత పడుతున్నారన్నారు.దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు.రోడ్డు ప్రమాదాలు ఒక్కరినే బలిగొనవు మొత్తం కుటుంబాన్నే చిన్నాభిన్నం చేస్తాయన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబ పరిస్థితి వర్ణనాతితమన్నారు.ఇలాంటి విపత్కర పరిస్థితులను నిత్యం కళ్లముందు చూస్తూనే ఉంటున్నప్పటికీ హెల్మెట్ దరించడంలో ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.పోలీసులు విధించే జరిమానాలకు భయపడి చాలా మంది హెల్మెట్‌ను కొంటున్నా,వాటిని వినియోగించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు.వెంట తెచ్చుకుని పోలీసులు కనిపిస్తే ధరించడం,లేదంటే బండి హ్యాండిల్‌కు తగిలించుకోవడం జరుగుతోందన్నారు.రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు సహజంగా తలకు ఎక్కువ శాతం గాయాలు అవుతాయన్నారు. తలకు తగిలే గాయాల వలన ఎక్కువమంది మరణానికి గురవుతున్నారన్నారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించి ఉన్నట్లయితే రోడ్డు ప్రమాదం సంబంధించిన తలకు గాయాలు కాకుండా రక్షిస్తుందన్నారు.తద్వారా చిన్నపాటి గాయాలతో ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.ద్విచక్ర వాహనదారులను రోడ్డు ప్రమాదాల బారి నుండి రక్షించే ప్రయత్నంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నా మన్నారు.హెల్మెట్ ధరించడం వల్ల అనేక ప్రయోజనాలున్నా యన్నారు.ప్రమాదంలో తలకు గాయాలు తగలకుండా కాపాడడంతో పాటు దుమ్ము,ధూళి,ఎండల నుండి రక్షణ కల్పిస్తుం దన్నారు.ఐఎస్ఐ మార్కు వున్న తేలికపాటి నాణ్యమైన హెల్మెట్ లను కొనుగోలు చెయ్యాలని, తలకు సరిపడే విధంగా చూసుకోవాలని, తల,మెడ,గడ్డం కింద భాగం వరకు రక్షణ ఇచ్చే విధంగా ఉండాలన్నారు.తలకు హెల్మెట్ ఉన్నప్పుడు వెనుక వచ్చే వాహనాల హారన్ వినపడేలా ఉండాలన్నారు.చిన్నపాటి దూరమైనప్పటికీ ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు తుచా తప్పకుండా హెల్మెట్ ధరించిడం ద్వారా ప్రమాదాల సమయంలో చాల వరకు సురక్షితంగా బయట పడే అవకాశం ఉందన్నారు.ఇంటి వద్ద మన కోసం కుటుంబసభ్యులు ఎదురు చూస్తుంటారని గుర్తించుకోవాలని ఎస్పీ సూచించారు.

# సమస్య పరిష్కారం అయ్యేంత వరకు సీపీఐ పోరాటం

◆ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్

**బాపట్ల – నవభూమి :** సిపిఐ పార్టీ కార్మికుల సమస్యల కోసం అహర్నిశలు పనిచేస్తూ ఉందని కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటాలు చేసి వాటన్నిటిని నెరవేర్చే వరకు నిద్రపోకుండా అనునిత్యం కార్మికులకు అండగా ఉంటుందని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ పేర్కొన్నారు.పట్టణంలోని శృంగారపురం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ శతజయంతి వారోత్సవాన్ని నిర్వహించి జెండా ఆవిష్కరించారు.నియోజకవర్గ కార్యదర్శి బక్క రామకృష్ణారెడ్డి అంబేద్కర్ సర్కిల్ వద్ద,పట్టణ కార్యదర్శి ముత్తిరెడ్డి శ్రీనివాసరావు సంజీవ్ గాంధీ కాలనీ వద్ద శతజయంతి ఉత్సవాలు జరిపి పార్టీ జండాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఐ పార్టీ నీటి సమస్య పై పోరాడి ప్రాణాలు అర్పించి నాగార్జున సాగర్ డాం నిర్మాణానికి పునాదులు వేసిందని, కార్మికుల కోసం పోరాడి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సాధించిందన్నారు.ఆనాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం మహెూజ్వల పోరాటాల కేతనంగా,కార్మికవర్గ సైద్ధాంతిక శక్తిగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందన్నారు.1917 అక్టోబరు రష్యా విప్లవం స్ఫూర్తితో 1925 డిసెంబరు 26న కాన్పూరులో కమ్యూనిస్టు పార్టీ పురుడు పోసుకుందన్నారు.ఆనాటి జాతీయోద్యమంలో కలిసి నడుస్తూ సంపూర్ణ స్వాతంత్రం భారత ప్రజల లక్ష్యంగా పెనుగర్జన చేసిందన్నారు.బ్రిటీష్ పాలకులు 32 మంది కమ్యూనిస్టు నాయకులపై అక్రమ కేసులతో అరెస్టులు చేసి జైళ్లలో నిర్బంధించారన్నారు.ఆరంభ కాలంలోనే కాన్పూరు,మీరట్, పెషావర్ కుట్ర కేసులను కమ్యూనిస్టు పార్టీ ఎదుర్కొని ఏఐటీయూసీని కార్మికవర్గ హక్కుల వేదికగానే కాకుండా,జాతీయోద్యమంలో భాగం చేసిందన్నారు.దేశంలో భూమిని,సంపదను తమ గుప్పిట్లో పెట్టుకుని ప్రజలచేత వెట్టిచాకిరీ చేయించే ఫ్యూడల్ సంస్థానాధీసులకు,జమీందారులకు,జాగీరిదారులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టిందన్నారు. దున్నేవాడికి భూమి కావాలనే నినాదాన్ని దేశం ముందుకు తీసుకు వచ్చి మార్క్సిజం తాత్విక శక్తితో కమ్యూనిస్టు పార్టీ ఒక రాజకీయ బౌతిక శక్తిగా రూపు దాల్చిందన్నారు.ఆకలి,కన్నీళ్లు, దోపిడీలేని సమసమాజం కావాలని సోషలిజాన్ని విరామ మెరుగక ప్రచారం చేసి పాలకులు దీని ప్రభావం నుంచి తప్పుకోలేక సోషలిజం అనే పదాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారు.పార్టీ పుట్టుక నుంచి ఈనాటి వరకూ కష్టజీవుల పార్టీగా,నిరుపేదల ప్రతినిధిగా మొక్కవోని దీక్షా దక్షతలతో తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ శత వసంతాల మైలురాయిని చేరుకుందన్నారు. అమర వీరుల ఆశయాలను తలపోసుకుని,పునరుత్తేజంతో ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు,ఆట్ల పోలిరెడ్డి,కృష్ణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



## జనవరి2న విద్య వైజ్ఞానిక ప్రదర్శన



**మామిడికుదురు. డిసెంబర్ 28.నవభూమి.** మామిడికుదురు మండలం ఈదరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 2వ తేదీన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశామని ఎంఈఓ లు 1.2 లక్ష్మీనారాయణ .వెంకన్నబాబు . గురువారం. ఒక ప్రకటనలో తెలిపారు మండల పరిధిలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు దీనికి నోడల్ అధికారిగా సాయిబాబాను. ఎంపిక చేసామన్నారు.

## ప్రమాద బాధితులకు అండగా జేజేఎఫ్



**బాపట్ల – నవభూమి :** రోడ్డు ప్రమాదంలో బాలుడు మరణించి తండ్రి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారి కుటుంబానికి జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. 22వ తారీఖున చీరాలలో రోడ్డు ప్రమాదంలో మరణించిన బాలుడు కుటుంబానికి అసోసియేషన్ సభ్యులు రూ.11,500లు బాధితుల కుటుంబ సభ్యులకు అందించారు.వివరాల్లోకి వెళితే బాపట్ల ఆనందనగర్‌కు చెందిన ఆరితోటి ప్రవీణ్ కుమార్ భార్య బిడ్డలతో కలిసి 22వ తేదీన చీరాల వెళ్లి క్రిస్మస్ షాపింగ్ చేసి తిరిగి వస్తున్న తరుణంలో చీరాల పట్టణంలోని కారంచేడు ఫ్లైఓవర్ మీద ఆర్టీసి బస్సు ఢీకొనడంతో బాలుడు సంఘటన స్థలంలో మృతి చెందగా బాలుని తండ్రి ప్రస్తుతం గుంటూరు లలిత హాస్పిటల్‌లో తల్లి చీరాల హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని కుటుంబీకులు తెలిపారు.ఈ మేరకు బాధిత కుటుంబానికి గురువారం జై భీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తరఫున ఆ కుటుంబానికి రూ.11,500లు ఆర్థిక సహాయం చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.

## రంగు మారిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం: వ్యవసాయ అధికారి వాసుదేవరావు

**మాడుగుల డిసెంబర్ 26 నవభూమి:** మండలం లోని జాలంపల్లి , పోతనపూడి అగ్రహారం గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు.ముందుగా వరి క్షేత్రాలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పొలాల్లో తడిసిపోయిన ధాన్యం రంగు మారిన కూడా వాటిని కొనేందుకు ప్రభుత్వం సిద్ధం గా ఉందని అన్నారు.ధాన్యం తడిచాయని కలత చెందనక్కరలేదని తెలిపారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులకు తప్పని డోలి మోతలు

◆ డోలి మోతలో మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి





**మాడుగుల డిసెంబర్ 26 నవభూమి :** మండలం లోని జాలంపల్లి పంచాయతీ శివారు సిరిపూరం గ్రామానికి చెందిన చెదల వెంకటలక్ష్మి అనే గర్భిణీకి బుదవారం సాయంత్రం పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో గ్రామస్థులు ఆమెను డోలీ కట్టి మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారని డోలీ లో వెళ్లిన తల్లి మగ బిడ్డకు జన్మనిచ్చిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని నరసింహమూర్తి తెలిపారు. ఈ గ్రామానికి రోడ్డు అసంపూర్తిగా నిలిచి పోవడంతో గిరిజనులు నానా అవస్థలు పడుతు న్నారని తెలిపారు. రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి వెంటనే గిరిజనులు కష్టాలను తీర్చాలని , సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరట నరసింహమూర్తి డిమాండ్ చేసారు.సార్వత్రిక ఎన్నికల ముందు ఏసియన్ బ్యాంకు నిదులతో సుమారుగా 5 కోట్లు 30 లక్షలతో మంజూరైన రోడ్డు ఫారెస్ట్ పర్మిషన్ కావాలని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ను కోరగా ఫారెస్ట్ పర్మిషన్ కోసం నిలుపుదల చేశారు. ఫారెస్ట్ పర్మిషన్ ఇచ్చి రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు.గత ప్రభుత్వం ఎర్త్ వర్క్ చేసిందని తెలిపారు.ఎన్నికల అయిన తరువాత కూటమి ప్రభుత్వ పట్టించుకోవక పోవడంతో, ఎక్కడా పనులు అక్కడె నిలిచి పోయాయని తెలిపారు.రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు గర్భిని స్త్రీని గ్రామస్తులు డోలికట్టి మోసుకు వచ్చారని తెలిపారు.కూటమి ప్రభుత్వం అదికారం లోకి వచ్చిన తర్వాత ఏ గ్రామానికి డోలి మోతలు ఉండ కూడదని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారని , కాని గిరిజనులకు డోలి మోతలు తప్పడం లేదన్నారు.కాని రోజు ఏదో ఒక గ్రామంలో గిరిజనులు డోలీలతో మోసుకు వస్తునే ఉన్నారని తెలిపారు.గర్భిని స్త్రీ లే కాదని ఈ గ్రామాల్లో ముసలి వారు చిన్న పిల్లలు తో పాటు నిత్యవసర వస్తువులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వెంటనే డోలి మోతలు ఆరి కట్టాలని అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డును వెంటనే పూర్తి చేసి గిరిజను లు కష్టాలు తీర్చాలని నరసింహమూర్తి డిమాండ్ చేశారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**ఎమ్మిగనూరు, డిసెంబరు 26 :నవభూమీ):** గుర్తుతెలియని ఆటో ఢీకొని వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు . నందవరం గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు నందవరం గ్రామంలో ఒక వ్యక్తి నడుచుకుంట వస్తుండగా ఆటో అతివేగంతో వచ్చి ఆ వ్యక్తిపై దూసుకెళ్లింది.ఆటోను అడ్డగించి వెంబడించిన ఆటో డ్రైవర్ ఆటోను ఆపకుండా నాగలదీన్నే వైపు వెళ్ళిపోవడం జరిగిందని గ్రామస్తులు చెప్పారు.చనిపోయిన వ్యక్తి కిందిగేరి బోయ రామన్నగా గుర్తించడం జరిగింది.విషయం తెలుసుకున్న నందవరం ఎస్ఐ శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.కేసు నమోదు చేసి ఆటో డ్రైవర్ కోసం దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## రొళ్ల ఎసైకు ఘన సన్మానం



**మడకశిర, డిసెంబర్26,నవభూమి:** రొళ్ల మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వీరాంజనేయులకు గురువారం స్థానిక టిడిపి జనసేన శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై కు పూలహారం వేసి సాల్వ్ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మురళీ పాఠశాల అధ్యక్షులు ఆనంద్ ,గుడ్డుగురికి మాజీ సర్పంచ్ ఎస్సీ సెల్ సెల్ తాలూకా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, తాలూకా కార్యదర్శి నారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మూర్తి, తదితర టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మడకశిరలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు



**మడకశిర,డిసెంబర్26, నవభూమి:** మడకశిర పట్టణంలోని సంత మార్కెట్ వద్ద సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. సిపిఐ తాలూకా కార్యదర్శి %=. +% పవిత్ర ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని ఆదిరెడ్డిపాలెం ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్త కాలు పంపిణీ కార్యక్రమం ముఖ్యఅతిథి గా ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీనివాసులు భాస్కర్ హాజరయ్యారు. భాస్కర్ చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. హేమలత ,ఉపాధ్యాయుడు ఈ.శివన్న ,పట్టణ సిపిఐ పట్టణ కార్యదర్శి కన్యా కుమారి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకాశంలో నిఘా!

**రణస్థలం, నవభూమి:** జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సర్కిళ్లతో పాటు నేరాలు అధికంగా నమోదయ్యే చోట డ్రోన్ల సేవలను వినియోగంలోకి తెచ్చేందుకు పోలీసు శాఖ సిద్ధమవుతోంది. ఎస్పీ మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ప్రయోగాత్మకంగా జేఆర్‌పురం సర్కిల్‌లో డ్రోన్లను వినియోగించింది. ఇది సక్సెస్ కావడంతో జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని భావిస్తోంది. జిల్లాలో సుదీర్ఘ సముద్ర తీరం ఉంది. 193 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. మరోవైపు 197 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి సైతం ఉంది. ఇంకో వైపు వందల కిలోమీటర్ల రైల్వేలైన్ విస్తరించి ఉంది. ఆపై మన్య ప్రాంతం.. చెంతనే ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ఉన్నాయి. అందుకే నేరాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.గంజాయి రవాణాకు జిల్లా అడ్డాగా మారుతోంది. అదే సమయంలో తూర్పు కనుమల్లో ఒకటైన మహేంద్రగిరులు సరిహద్దు ప్రాంతంలో ఉన్నాయి. విలువైన వృక్ష సంపదతో పాటు అరుదైన జంతువులు, జీవరాశులు ఉన్నాయి.